# పాఠశాల విద్యాశాఖ - తెలంగాణ ప్రభుత్వం

## ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల విద్యావిషయక క్యాలెండర్

## 2014-15

పిల్లలు జాతి సంపద, వారిలో దాగి ఉన్న వైయక్తిక ప్రతిభ, వ్యుత్పత్తులను వెలికితీసి నాణ్యమైన విద్య ద్వారా అభివృద్ధి పరచి, వారిని, వారివారి అభిలషణీయమైన రంగాలలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనేదే పాఠశాల విద్యాశాఖ సంకల్పం. ఈ దిశలో రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (SCERT) దేశంలోనే ఉత్తమోత్తమ విద్యావేత్తల సహకారంతో, రాష్ట్రంలో ఉన్న అందరి (విద్యలో భాగస్వాములైన ఎల్లరను) ఆలోచన విధానాలను దృష్టిలో ఉంచుకొని బాలల విద్యాహక్కు చట్టం (RTE) -2009, NCF-2005లకు అనుగుణంగా చక్కని విద్యా ప్రణాళిక (Curriculum) రూపొందించబడినది. ఇది 2011-12 నుండి అమలులోకి వచ్చింది. పాఠశాల విద్యకు ఇదే పునాది. దీనిలో భాగమే పాఠశాల విద్య (1 నుండి 10 తరగతుల)పై "రాష్ట్ర దృక్పథం" (Vision of the State) తయారు చేయబడింది.

## రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధిపత్రం - 2011

### రాష్ట్ర దృక్పథం (Vision of the State)

ఇతరులను సరిగా అర్థం చేసుకుంటూ బాధ్యతాయుతులైన పౌరులుగా పిల్లలందరూ రూపొందేందుకు ఉన్నత ప్రమాణాలుగల నాణ్యమైన విద్యను పిల్లలందరికి అందజేయడమే రాష్ట్రదృక్పథం. పిల్లలకు వాళ్ల పరిసరాల పట్ల అవగాహన ఉండి దాన్ని గురించి వాళ్లు విమర్శనాత్మకంగా ఆలోచించాలి. వాళ్లు శ్రద్ధగా వినాలి. నిర్భయంగా మాట్లాడాలి. చదివినదీ, విన్నదీ అర్థం చేసుకోవాలి. అంతేకాక దాన్ని ప్రశ్నించగలగాలి. స్నేహపూరితమైన సహజ అభ్యసన వాతావరణంలో పిల్లలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించేందుకు, సందేహ నివృత్తి చేసుకునేందుకు ఉపాధ్యాయులు దోహదపడాలి. పిల్లల నైపుణ్యాలను పెంపొందిస్తూ అర్థవంతమైన బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. ఉపాధ్యాయులు సమాజం నుండి నేర్చుకుంటూ, నేర్చుకున్న ప్రతి దాన్ని తరగతి గదిలో అన్వయించాలి. పాఠశాల తమదనే భావన తల్లిదండ్రులలోనూ, సమాజంలోనూ ఉండాలి. వాళ్లు పాఠశాల కార్యకలాపాల్లో పాల్గొనాలి. యాంత్రికత, భౌతికత, పోటీతత్వం ప్రబలమవుతున్న ఈ ప్రపంచంలో సహకారం, ప్రతిస్పందన, మానవీయ, నైతిక విలువలకు పాఠశాల స్థానం కల్పించాలి.

దీని అమలులో కీలకపాత్ర పోషించేవారు ఉపాధ్యాయులే.. వారి అంకిత భావాలు, సామర్థ్యాలు, బోధనా నైపుణ్యాలు, కార్యశీలతలే ఆశించిన లక్ష్యాలను దరిచేరుస్తాయి అని ఆకాంక్షిస్తూ పిల్లల భవిష్యత్తుకు బాట వేస్తారని... ఆశిస్తూ...

విద్య మా హక్కు

సర్వ శిక్షా అభియాన్

అందరూ చదవాలి - అందరూ ఎదగాలి

కమీషనర్ మరియు సంచాలకులు,
పాఠశాల విద్యాశాఖ
తెలంగాణ, హైదరాబాదు

రాష్ట్ర పథక సంచాలకులు,
తెలంగాణ సర్వ శిక్షా అభియాన్
హైదరాబాదు

www.tgteachers.in

# ఉపాధ్యాయులకు ప్రత్యేక సూచనలు

- ఈ క్యాలెండర్‌లో పొందుపరచిన అన్ని విషయాలను ఖచ్చితంగా అమలు జరపాలి. జిల్లా విద్యాశాఖాధికారి, ప్రాజెక్టు అధికారి, సర్వశిక్షా అభియాన్‌లకు, ప్రధానోపాధ్యాయులు / మండల విద్యాధికారుల సమావేశాలను రెండు మాసాలకొకసారి నిర్వహించాలని నిర్ణయించారు. ఒకవేళ అత్యవసర పనులతో మండల విద్యాధికారులతో / ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించవలసి వస్తే పాఠశాల పనివేళల తర్వాతనే నిర్వహించాలని సూచించారు. విద్యా బోధన కుంటుపడకుండా ఉండటమే ఈ సూచనల ముఖ్య ఉద్దేశ్యం.

- ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు పాఠశాలలో **ప్రవేశాన్ని** జూన్ 1 నుండే కల్పించారు. ఇందుకు వీలుగా ఈ సంవత్సరం అన్ని పాఠశాలలు సిద్ధంగా ఉంటాయి. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలి. బోధన జూన్ 12 నుండి ప్రారంభమవుతుంది. జూన్ 1 నుండి 12 వరకు పాఠశాలల్లో ఇందుకు అవసరమైన పనులను చేపడతారు. సామాగ్రిని సిద్ధం చేసుకుంటారు. పరిశుభ్రతను పాటిస్తారు.

- బడి బయట పిల్లల నమోదు, తరగతి సంసిద్ధత మొదలగు అంశాలను జూన్ నెలలోనే పూర్తి చేయడం జరుగుతుంది. ఈ విషయాలను **ఆగస్టు**లో సమీక్ష చేసి ప్రభుత్వానికి నివేదిక కూడా పంపడం జరుగుతుంది. తరవాత నెలల్లో క్యాలెండర్‌లో పొందుపరచిన విధంగా పాఠ్యాంశాల బోధన, సహపాఠ్య కార్యక్రమాలను నిర్వహిస్తారు.

- ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్య కార్యక్రమాలను **(ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్)** పాఠశాల కార్యక్రమాలతో అనుసందిస్తూ బోధన చేయడం జరుగుతుంది. వీటికి సంబంధించిన విషయాలను క్యాలెండర్‌లో పొందుపరిచారు.

- **'బాలికా చేతనా'** కార్యక్రమాలను కూడా పొందుపరచి ప్రతి మూడునెలలకొకసారి బాలికల/ బాలురను (బాలికా సంఘాలు) సమాయత్తం చేస్తూ బాలికలపై వివక్షతలను తగ్గించే దిశలో జరిగే కార్యక్రమాలను క్యాలెండర్‌లో పొందుపరిచారు.

- పిల్లలు పాఠశాలలో చేరగానే అన్ని సబ్జక్టులలో విద్యార్థుల స్థాయిని తెలుసుకొని తరగతిలో కొనసాగడానికి అవసరమైన అభ్యాసాన్ని కల్పించాలి. పిల్లలందరూ కనీసం చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు చేయగల్గేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఇది చేయగల్గిన పిల్లలు మాత్రమే మిగతా విషయాలను నేర్చుకోగలుగుతారు.

- ఈ సంవత్సరం **పాఠశాల యాజమాన్య కమిటీ** (ఎస్.ఎం.సి.) సమావేశాలు ప్రతి **రెండు నెలలకొకసారి** జరిగేలా నిర్ణయించడం జరిగింది. ఏ ఏ మాసాలలో సమావేశాలు నిర్వహించాలి? ఏమి చర్చించాలి? అనే అంశాలను ఈ క్యాలండర్‌లో పొందుపరచడం జరిగింది.

- పిల్లలు నేర్చుకోవడం తరగతి గదులకే పరిమితం కాకుండా, బాహ్య ప్రపంచంలో పరిసరాలను పరిశీలించడం, ప్రతిచర్యలు జరపడం ద్వారా నేర్చుకోవాలి. ఇందుకోసం నూతన పాఠ్యపుస్తకాలలో ప్రాజెక్టు పనులు ఉన్నాయి. కాబట్టి పిల్లల అభ్యసనంలో భాగంగా తప్పనిసరిగా పిల్లలను పరిసరాలలోకి, సమాజంలోకి తీసుకెళ్ళడం ద్వారా వారి జ్ఞాన నిర్మాణానికి తోడ్పడాలి.

- ఈ సం॥రంలో జరిగే నాలుగు పాఠశాల కాంప్లెక్సు సమావేశాలను విద్యార్థుల ప్రగతికి ఎలా వినియోగించుకోవాలో ఏ నెలలో నిర్వహించాలో కూడా క్యాలెండర్‌లో సూచించారు.

- **విద్యా మేళాలు** డిసెంబర్ నెలలోపే పూర్తి చేయాలని నిర్ణయించారు. వీటిని డిసెంబర్ మాసంలో జరిగే స్కూల్ కాంప్లెక్సు సమావేశాలలోనే నిర్వహించాలి. వీటి సక్రమ నిర్వహణకు నవంబరు మాసంలోనే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని క్యాలెండర్‌లో సూచించారు.

- పాఠశాల పనిగంటలను RTE ప్రకారం పెంచడం జరిగింది. తద్వారా విద్యార్థుల అభ్యసన సమయంలో ఉపాధ్యాయుల తయారీ, విద్యా సహపాఠ్య కార్యక్రమాల నిర్వహణ, తదితర అంశాలపై దృష్టి ఉంచడం జరిగింది. వివిధ పాఠశాలల కాలనిర్ణయ పట్టికను క్యాలెండర్‌లో పొందుపరిచారు.

- విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో ఏమి నేర్చుకున్నారో తెలపడానికి **మార్చి** మాసంలో వారి వారి పాఠశాలల్లో విద్యా, విద్యేతర అంశాలపై అన్ని పాఠశాలల్లో ప్రదర్శనలు, పోటీలు, కృత్యాల నిర్వహణ జరుగుతాయి. వీటిని వార్షికోత్సవం సందర్భంగా విజయవంతంగా నిర్వహించాలి.

- ఈ సంవత్సరంలో వినియోగదారుల క్లబ్బులను పాఠశాలల్లో పిల్లలతో ఏర్పాటు చేసి మధ్యాహ్న భోజన పథకం, పర్యావరణం వంటి అంశాలపై చర్చించడం జరుగుతోంది. NGC, NCC, Scouts and Guides వంటి కార్యకలాపాలను సక్రమంగా, విజయవంతంగా నిర్వహించాలని క్యాలెండర్‌లో సూచించడం జరిగింది.

- నిరంతర సమగ్ర మూల్యాంకనం నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని కూడా క్యాలండర్‌లో పొందుపరిచారు.

- 2014-15 సంవత్సరంనుండి 9, 10 తరగతులకు పరీక్షల సంస్కరణలు అమలుపరుచుటకు ప్రభుత్వం G.O. 17ను విడుదల చేశారు. G.O. లోని సూచించిన విధంగా 9, 10 తరగతులకు 100 మార్కులకుగాను FA లకు 20 మార్కులు, SA 80 మార్కులకు కేటాయించారు. అలాగే భాషలకు ఒకపేపరు, భాషేతర సబ్జక్టులకు రెండుపేపర్లుగా పరీక్షలు నిర్వహించబడతాయి. మిగతా వివరాలకు G.O. ను పరిశీలించండి.

www.tgteachers.in

www.tgteachers.in

# ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల కాలనిర్ణయ పట్టిక

### ఎ. రాష్ట్రంలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు - ప్రాథమికోన్నత పాఠశాలలకు

| 6 & 7 తరగతులకు | మొదటి గంట | రెండవ గంట | స్కూల్ అసెంబ్లీ | మొదటి పీరియడ్ | రెండవ పీరియడ్ | స్వల్ప విరామం | మూడవ పీరియడ్ | నాల్గవ పీరియడ్ | భోజన విరామం | ఐదవ పీరియడ్ | ఆరవ పీరియడ్ | స్వల్ప విరామం | ఏడవ పీరియడ్ | ఎనిమిదవ పీరియడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 9-00 | 9-05 | 9-05 నుండి 9-15 | 9-15 నుండి 10-00 | 10-00 నుండి 10-45 | 10-45 నుండి 11-00 | 11-00 నుండి 11-45 | 11-45 నుండి 12-30 | 12-30 నుండి 1-20 | 1-20 నుండి 2-05 | 2-05 నుండి 2-50 | 2-50 నుండి 3-00 | 3-00 నుండి 3-45 | 3-45 నుండి 4-30 |
| కేటాయించిన సమయం | | | 10 ని॥ | 45 ని॥ | 45 ని॥ | 15 ని॥ | 45 ని॥ | 45 ని॥ | 50 ని॥ | 45 ని॥ | 45 ని॥ | 10 ని॥ | 45 ని॥ | 45 ని॥ |

### ఎ. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు, హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు

| 6 & 7 తరగతులకు | మొదటి గంట | రెండవ గంట | స్కూల్ అసెంబ్లీ | మొదటి పీరియడ్ | రెండవ పీరియడ్ | స్వల్ప విరామం | మూడవ పీరియడ్ | నాల్గవ పీరియడ్ | భోజన విరామం | ఐదవ పీరియడ్ | ఆరవ పీరియడ్ | స్వల్ప విరామం | ఏడవ పీరియడ్ | ఎనిమిదవ పీరియడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 9-00 | 9-05 | 9-05 నుండి 9-15 | 9-15 నుండి 10-00 | 10-00 నుండి 10-45 | 10-45 నుండి 11-00 | 11-00 నుండి 11-45 | 11-45 నుండి 12-30 | 12-30 నుండి 1-20 | 1-20 నుండి 2-05 | 2-05 నుండి 2-50 | 2-50 నుండి 3-00 | 3-00 నుండి 3-45 | 3-45 నుండి 4-30 |
| కేటాయించిన సమయం | | | 10 ని॥ | 45 ని॥ | 45 ని॥ | 15 ని॥ | 45 ని॥ | 45 ని॥ | 50 ని॥ | 45 ని॥ | 45 ని॥ | 10 ని॥ | 45 ని॥ | 45 ని॥ |

### ఎ. రాష్ట్రంలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు (హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు, జిల్లా కేంద్రాలకు మినహాయింపు) - ఉన్నత పాఠశాలలకు

| 6 నుండి 10 తరగతులకు | మొదటి గంట | రెండవ గంట | స్కూల్ అసెంబ్లీ | మొదటి పీరియడ్ | రెండవ పీరియడ్ | మూడవ పీరియడ్ | స్వల్ప విరామం | నాల్గవ పీరియడ్ | ఐదవ పీరియడ్ | భోజన విరామం | ఆరవ పీరియడ్ | ఏడవ పీరియడ్ | స్వల్ప విరామం | ఎనిమిదవ పీరియడ్ | తొమ్మిదవ పీరియడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 9-00 | 9-05 | 9-05 నుండి 9-15 | 9-15 నుండి 10-00 | 10-00 నుండి 10-40 | 10-40 నుండి 11-20 | 11-20 నుండి 11-30 | 11-30 నుండి 12-10 | 12-10 నుండి 12-50 | 12-50 నుండి 1-40 | 1-40 నుండి 2-20 | 2-20 నుండి 3-00 | 3-00 నుండి 3-10 | 3-10 నుండి 3-50 | 3-50 నుండి 4-30 |
| కేటాయించిన సమయం | | | 10 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 50 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ |

### బి. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు, హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు

| 6 నుండి 10 తరగతులకు | మొదటి గంట | రెండవ గంట | స్కూల్ అసెంబ్లీ | మొదటి పీరియడ్ | రెండవ పీరియడ్ | మూడవ పీరియడ్ | స్వల్ప విరామం | నాల్గవ పీరియడ్ | ఐదవ పీరియడ్ | భోజన విరామం | ఆరవ పీరియడ్ | ఏడవ పీరియడ్ | స్వల్ప విరామం | ఎనిమిదవ పీరియడ్ | తొమ్మిదవ పీరియడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 9-00 | 9-05 | 9-05 నుండి 9-15 | 9-15 నుండి 10-00 | 10-00 నుండి 10-40 | 10-40 నుండి 11-20 | 11-20 నుండి 11-30 | 11-30 నుండి 12-10 | 12-10 నుండి 12-50 | 12-50 నుండి 1-40 | 1-40 నుండి 2-20 | 2-20 నుండి 3-00 | 3-00 నుండి 3-10 | 3-10 నుండి 3-50 | 3-50 నుండి 4-30 |
| కేటాయించిన సమయం | | | 10 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 50 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ |

హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో గల పాఠశాలలకు, రంగారెడ్డి జిల్లాల్లోగల పాఠశాలలకు ప్రాంతాలనుబట్టి కాలనిర్ణయ పట్టిక (వ్యవధి తగ్గకుండా) జిల్లా కలెక్టరుతో చర్చించి మార్పులు చేర్పులు చేపట్టుకోవచ్చు.

# కాల నిర్ణయ పట్టిక - ఉన్నత పాఠశాలల విషయవారీ భారత్వం

### ప్రాథమికోన్నత పాఠశాలలు

| క్ర.సం. | సబ్జక్టు/అంశం | వారానికి కేటాయించిన పీరియడ్లు (ఒక్కో తరగతికి) |
|---|---|---|
| | **అ. భాషలు** | |
| 1. | మాతృభాష/ప్రథమభాష | 6 |
| 2. | ద్వితీయభాష - హిందీ | 4 |
| 3. | తృతీయభాష - ఆంగ్లం | 6 |
| 4. | గ్రంథాలయ పుస్తకపఠనం, ప్రతిస్పందన | 2 |
| | **ఆ. భాషేతర అంశాలు** | |
| 5. | గణితం | 8 |
| 6. | విజ్ఞానశాస్త్రం | 5 |
| 7. | ప్రయోగాలు చేయడం | 1 |
| 8. | సాంఘికశాస్త్రం | 6 |
| 9. | సమకాలీన, సామాజిక అంశాలపై చర్చ | 1 |
| | **ఇ. సహపాఠ్యాంశాలు** | |
| 10. | ఆరోగ్య వ్యాయామవిద్య | 3 |
| 11. | పని కంప్యూటర్ విద్య | 2 |
| 12. | విలువల విద్య, జీవన నైపుణ్యాలు | 2 |
| 13. | కళలు, సాంస్కృతిక విద్య | 2 |
| | వారానికి మొత్తం పీరియడ్లు (ఒక తరగతికి) | 48 |

### ఉన్నత పాఠశాలలు

| క్ర.సం. | విషయం/అంశం కరిక్యులర్ (విద్యా విషయక) సబ్జక్టులు | వారానికి కేటాయించిన పీరియడ్లు (ఒక్కో తరగతికి) |
|---|---|---|
| | **అ. భాషలు** | |
| 1. | మాతృభాష/ప్రథమభాష | 6 |
| 2. | ద్వితీయభాష - హిందీ | 4 |
| 3. | తృతీయభాష - ఆంగ్లం | 6 |
| 4. | గ్రంథాలయ పుస్తకపఠనం, ప్రతిస్పందన | 2 |
| | **ఆ. భాషేతర అంశాలు** | |
| 5. | గణితం | 8 |
| 6. | భౌతిక రసాయన శాస్త్రం | 4 |
| 7. | జీవ శాస్త్రం | 4 |
| 8. | ప్రయోగాలు చేయడం | 1 |
| 9. | సాంఘికశాస్త్రం | 6 |
| 10. | సాంఘికశాస్త్రం - సమకాలీన, సామాజిక అంశాలపై చర్చ | 1 |
| | **ఇ. సహపాఠ్యాంశాలు** | |
| 11. | ఆరోగ్య వ్యాయామవిద్య | 3 |
| 12. | పని కంప్యూటర్ విద్య | 3 |
| 13. | విలువల విద్య, జీవన నైపుణ్యాలు | 3 |
| 14. | కళలు, సాంస్కృతిక విద్య | 3 |
| | వారానికి మొత్తం పీరియడ్లు (ఒక తరగతికి) | 54 |

# పాఠశాల విద్యాశాఖ – తెలంగాణ ప్రభుత్వం

## ప్రాథమికోన్నత & ఉన్నత పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15

## జూన్ - 2014

- **01.06.2014** నుండి **12.06.2014** వరకు పాఠశాలను ప్రారంభానికి సమాయత్తం చేయాలి. పిల్లల నమోదు ప్రక్రియను ప్రారంభించాలి.
- **12-06-2014** పాఠశాల పునఃప్రారంభం.
- **12-06-2014**న ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేసి, కాలనిర్ణయ పట్టిక తయారుచేయాలి. CCEకి అనుగుణంగా కళలు-సాంస్కృతిక, పని, విలువలు-జీవననైపుణ్యాలు, వ్యాయామ, ఆరోగ్య, కంప్యూటర్, విద్య మొదలైన వాటిపై బాధ్యతలను పంచాలి.
- **13-06-2014** నుండి **15-06-2014** వరకు ఉపాధ్యాయులకు సబ్జక్టు వారీగా బాధ్యతలను, తదనుగుణంగా కాలనిర్ణయ పట్టికను, సంస్థాగత ప్రణాళికను రూపొందించుకోవాలి. ఈ విద్యాసంవత్సరంలో సాధించాల్సిన ప్రగతి లక్ష్యాలను నిర్ధారించుకోవాలి.
- **15-06-2014** వరకు పిల్లలందరికీ పాఠ్యపుస్తకాల మరియు యూనిఫాంలు పంపిణీ చేయాలి.
- అన్ని తరగతుల్లో పిల్లల్ని చేర్చుకోవాలి. పాఠశాల వదిలివెళ్లేవారికి బదిలీ పత్రాలు ఇవ్వాలి. **9, 10** తరగతులకు మాత్రమే నిర్ణయించిన ఫీజు వసూలు చేయాలి.
- **13.6.2014** నుండి **22.6.2014** వరకు తరగతి వారీగా పిల్లలు ఆశించిన స్థాయిని పొందడానికి సంసిద్ధతా కార్యక్రమాలను నిర్వహించాలి. ఏయే సామర్థ్యాల్లో పిల్లలు వెనుకబడ్డారో వారి ప్రత్యామ్నాయ బోధనకు ప్రణాళిక తయారు చేసుకోవాలి, అమలుపరచాలి.
- **20-06-2014** నుండి **24-06-2014** వరకు ప్రారంభపరీక్ష నిర్వహణ, ఫలితాల విశ్లేషణ, విద్యాప్రమాణాల వారీగా పిల్లల ప్రగతి గుర్తించి CCE రిజిష్టర్‌లో నమోదుచేయాలి.
- **25-06-2014** పాఠశాల స్కౌట్స్, గైడ్సు యూనిట్‌ను రిజిష్టరు చేయించాలి.
- **26-06-2014** నుండి **29-06-2014** వరకు పాఠశాల గ్రంథాలయం, ప్రయోగశాల, బోధనాభ్యసన సామాగ్రి వినియోగించడంకోసం సిద్ధంచేయాలి.



**పనిదినాలు : 15 రోజులు** **జూన్ - 2014 సిలబస్**

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | 1. ఆకాశం నిండా (9) | 1. శ్రీలు పొంగిన జీవగడ్డ (10)<br>2. అతిథి మర్యాద (9) | 1. దండుభి | 1. శాంతికాంక్ష<br>ఉపవాచకం : 1.స్వామి వివేకానంద | 1. వెన్నెల (పద్యం) |
| హిందీ (ద్వితీయ భాష) | १. चित्र पठन (मैखिक)<br>१. स्व परिचय (मैखिक) | १. मन करता हा। (कविता) | १. हम होंगे कामयाब (कविता- गीत) | १. जिस देश में गंगा बहती है। (कविता गीत ) | १. बरसते बादल (कविता) |
| ఆంగ్లము (తృతీయ భాష) | Peace and Harmony | The Town Mouse and the Country Mouse | The Tattered Blanket | The Snake and the Mirror | 1. Personality Development |
| గణితం | 1. మన సంఖ్యలను తెలుసుకుందాం (13)<br>2. పూర్ణాంకాలు (6) | 1. పూర్ణ సంఖ్యలు (19) | అకరణీయ సంఖ్యలు | 1. వాస్తవ సంఖ్యలు | 1. వాస్తవ సంఖ్యలు |
| భౌతిక, రసాయన శాస్త్రం | 1. మన ఆహారం (10) | 1. ఆహారంలోని అంశాలు (10) | బలం | మన చుట్టూ ఉన్న పదార్థం | 1. ఉష్ణము |
| జీవశాస్త్రం | | | 1. విజ్ఞానశాస్త్రం అంటే ఏమిటి? 2. కణం-జీవుల మౌళిక ప్రమాణం | 1. కణ నిర్మాణం - విధులు<br>2. వృక్ష కణజాలం<br>పర్యావరణ విద్య 1,2,3 అభ్యాసాలు | (1) పోషణ - ఆహారసరఫరా వ్యవస్థ<br>(2) శ్వాసక్రియ - శక్తి ఉత్పాదక వ్యవస్థ<br>పర్యావరణ విద్య 1. భూగోళం వేడెక్కుతుంది.<br>2. మన పర్యావరణ పరిరక్షకులు<br>3. గాలిలోని రేణువు కలుషితాలను అంచనా వేశాం. |
| సాంఘీక శాస్త్రం | 1. మానచిత్రాల అధ్యయనం మరియు తయారీ (7)<br>2. గ్లోబు-భూమి నమూనా (7) | 1. వివిధరకాల పటాలను చదవడం (5)<br>2. వర్షం - నదులు (10) | పటాల అధ్యయనం విశ్లేషణ (7) | 1. వాన నీటిని దాచుకుందాం | **1. భారతదేశం : భౌగోళిక స్వరూపాలు**<br>**2. అభివృద్ధి భావనలు** |
| వ్యాయామవిద్య | 1. సంసిద్దీకరణ (వార్మింగ్అప్) | 1. సంసిద్దీకరణ (వార్మింగ్అప్) | 1. సంసిద్దీకరణ (వార్మింగ్అప్) | 1. సంసిద్దీకరణ (వార్మింగ్అప్) | 1. సంసిద్దీకరణ (వార్మింగ్అప్) |
| ఆరోగ్యవిద్య | 1. ఆరోగ్యం అంటే ఏమిటి?<br>రోగం అంటే ఏమిటి? | 1. రోగాలు - కారణాలు - పర్యవసానాలు | 1. మానసిక ఆరోగ్యం | I. విషజంతువులు<br>1. పాముకాటు | 1. ఆహారం - మూఢనమ్మకాలు |
| కళలు సాంస్కృతిక విద్య | | | | | |
| కంప్యూటర్ | | | | | |
| పనివిద్య | 1. పౌష్టికాహారం | 1. పౌష్టికాహారం | 1. పౌష్టికాహారం | 1. పౌష్టికాహారం | 1. పౌష్టికాహారం |
| విలువల విద్య - జీవన నైపుణ్యాలు | 1. బడిలో స్వేచ్ఛ (బడిలో స్వేచ్ఛగా ప్రవర్తించడం) | 1. భావవ్యక్తీకరణ (రాజ్యాంగబద్ధమైన స్వేచ్ఛ పట్ల అవగాహన పొందడం) | 1. స్వాతంత్ర్య ఆవశ్యకత (స్వాతంత్ర్యం యొక్క విలువను, ఆవశ్యకతను గుర్తించడం) | 1. స్వేచ్ఛగా ప్రశ్నిద్దాం! (స్వేచ్ఛ గురించి ప్రశ్నించడం, బాధ్యతలు నిర్వర్తించడం) | 1. మహిళా స్వేచ్ఛ (మహిళలు - స్వేచ్ఛ - మహిళా చట్టాలు) |

## ప్రార్థనా సమావేశం - నిర్వహణ - సూచనలు

### పాఠశాల ప్రార్థనా సమావేశం (అసెంబ్లీ)లో ఈ కింది అంశాలు నిర్వహించాలి

1. వందేమాతరం
2. జయజయహే తెలంగాణ లేదా ప్రభుత్వం నిర్ధారించిన గీతం
3. విద్యార్థుల ప్రతిజ్ఞ
   సోమ, మంగళ (ప్రథమ భాషలో),
   బుధ, గురు (ద్వితీయ భాషలో), శుక్ర, శని (తృతీయ భాషలో)
4. సూక్తి
5. పచ్చదనం-పరిశుభ్రత, ఆరోగ్యంపై సూచనలు
6. నేటి వార్తలలోని ముఖ్యాంశాలు, స్థానిక వార్తలు
7. Thought for the day లేదా 'మా ప్రశ్న - మీ జవాబు' (GK ప్రశ్న)
8. ప్రధానోపాధ్యాయుల సందేశం, ముఖ్య ప్రకటనలు
9. జాతీయ గీతం

సూచనలు :

1. మొదటి గంటకే ఉపాధ్యాయులు, విద్యార్థులందరు అసెంబ్లీకి సమావేశమవ్వాలి. రెండవ గంటకు అసెంబ్లీ ప్రారంభమవ్వాలి.
2. అసెంబ్లీకి ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరు కావాలి. ఆయా తరగతులవారీగా విద్యార్థులు క్రమశిక్షణతో, వరుస క్రమంలో ఉండేట్లు తరగతి ఉపాధ్యాయులు చూడాలి.
3. నేటిసూక్తి కోసం 'సూక్తి సుధ'లోనివి గాని, సేకరించిన సూక్తులుగాని, రోజుకు ఒకటి చొప్పన ప్రార్థనా సమయంలో ఉపాధ్యాయులు / విద్యార్థులు వినిపించాలి సంక్షిప్తంగా దాని గురించి వివరించాలి.
4. ప్రధానోపాధ్యాయుల సందేశం కోసం కేటాయించిన సమయంలో ప్రతిరోజు ఒక్కో విషయంపై అనగా జాతీయ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు, పర్యావరణం మొదలగు అంశాలపై పిల్లలతోగాని, ఉపాధ్యాయులతోగాని మాట్లాడించాలి.
5. ఉపాధ్యాయులు ప్రార్థనలో విధిగా పాల్గొనాలి. ఉపాధ్యాయులు ఏ కారణం చేతనైనా ప్రార్థనకు హాజరుకాకపోతే వారు ఉదయంపూట సి.ఎల్ (CL) లేదా అర్హతగల్గిన సెలవు పెట్టాలి.

ఇతర సూచనలు :

- RTE 2009 చట్టం ప్రకారం ప్రభుత్వం నుండి వచ్చిన ఉత్తర్వులు లేకుండా ఏ ఉపాధ్యాయుడూ కూడా పాఠశాల పనిదినాలలో పాఠశాలకు గైర్హాజరు కారాదు. అనారోగ్య పరిస్థితులలో వైద్య ధృవీకరణ పత్రంతోపాటు సెలవు నియమావళిననుసరించి అధికారుల అనుమతితో సెలవు పొందాలి.
- ఉపాధ్యాయులు సెలవు రోజుల్లో పనిచేస్తున్న ప్రాంతాన్ని విడిచి వెళ్లవలసి వస్తే, ప్రధానోపాధ్యాయుల అనుమతి పొందాలి. తమ చిరునామాను అనుమతి పత్రంలో/ సెలవు పత్రంలో స్పష్టంగా రాయాలి. ఇది ప్రధానోపాధ్యాయులకు కూడా వర్తిస్తుంది. ప్రధానోపాధ్యాయులు MEO/DEO అనుమతి పొందాలి.
- ప్రధానోపాధ్యాయులు కూడా సంబంధిత అధికారి నుండి అనుమతి ఉత్తర్వులు లేదా ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా పనిదినాలలో పాఠశాలను వదలి వెళ్లరాదు. ప్రభుత్వ అనుమతితో ఏవైనా సమావేశాలకు హాజరై సమావేశానంతరం సంబంధిత అధికారుల నుండి ఉపస్థితి పత్రం తీసుకొనిరావాలి. ఇది ఉపాధ్యాయులకు కూడా వర్తిస్తుంది. (డైరెక్టరు గారి ఉత్తర్వు సంఖ్య 3529/డిపిఇపి/బి2/2004, తేది 20.08.05 ప్రకారం)
- సంవత్సరంలో నాలుగుసార్లు నిర్వహించే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు విధిగా హాజరుకావాలి. అయితే పాఠశాలలను ఈ కారణంగా మూసివేయుటకు వీలులేదు. అంటే ఒక సమావేశానికి గాని, శిక్షణకుగాని 50 శాతానికి మించి ఉపాధ్యాయులను డిప్యూట్ చేయరాదు. ఒకవేళ ఉపాధ్యాయుడు ఆ సమావేశానికి హాజరు కానట్లయితే, అతను/ఆమె అదే మండలంలోని ఇతర స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరుకావాలి.
- విద్యా ప్రమాణాల సాధనకు అనుకూలంగా ప్రణాళిక రూపొందించుకొని, సామగ్రి తయారు చేసుకొని వాటిని వినియోగిస్తూ బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.

- **"బాలికా చేతన"** కార్యక్రమాల కోసం **బాలికా సంఘాలను** ఏర్పాటు చేసి బాధ్యతను అప్పగించాలి.
- పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోడానికి CCE రిజిష్టరును సిద్ధం చేసుకోవాలి.
- 4వ వారంలో **S.M.C.** ని ఏర్పాటు చేయాలి. మొదటి సమావేశాన్ని నిర్వహించాలి.
- "మీనా" రేడియో కార్యక్రమాన్ని విన్పించడానికి రేడియోను సిద్ధం చేసుకోవాలి.
- పాఠశాలలో ఎన్.జి.సి. క్లబ్బును, వినియోగదారుల క్లబ్‌ను ఏర్పాటు చేయాలి.
- పరిసరాలలో బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలందరినీ చేర్చుకొని రిజిష్టర్‌లో నమోదు చేయాలి. ఈ విషయానికై బోధనా అభ్యసనకు ఉపయోగించే విలువైన కాలాన్ని వృధా చేయకూడదు.
- జూలైలో జరగబోయే జిల్లా స్థాయి INSPIRE ప్రదర్శనకు ఉపాధ్యాయులందరూ INSPIRE అవార్డు గ్రహీతలను గుణాత్మక నమూనాలతో సిద్ధంగా ఉంచాలి.
- పాఠశాలకు మంజూరైన అన్ని రకాల నిధులు మరియు ఖర్చుల వివరాలను పాఠశాల నోటీస్ బోర్డులో తప్పనిసరిగా ఉంచాలి.

# పాఠశాల విద్యాశాఖ – తెలంగాణ ప్రభుత్వం

## ప్రాథమికోన్నత & ఉన్నత పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15

## జూలై - 2014

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు:

- 09.07.2014 నాటికి CWSN పిల్లలను గుర్తించి వారికి ఉపకరణాలు, ఉపకారవేతనాల కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తులు పంపాలి.
- 11-07-2014 **ప్రపంచ జనాభా దినోత్సవం** సందర్భంగా పిల్లలకు వ్యాసరచన, వక్తృత్వపోటీలు నిర్వహించాలి.
- జూన్, జూలై మాసాల్లో పూర్తయిన పాఠాల ఆధారంగా మొదటి నిర్మాణాత్మక మూల్యాంకనం ($FA_1$) ఫలితాలను CCE రిజిష్టరులో నమోదుచేయాలి.
- 4వ వారంలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి మొదటి నిర్మాణాత్మక ఫలితాలపై సమీక్షించాలి. తదుపరి $FA_2$ కు లక్ష్యాలను నిర్ధారించాలి.
- జూలై రెండవ వారంలో వారంరోజులపాటు **"వనమహోత్సవ కార్యక్రమం"** నిర్వహించి చెట్లను నాటాలి. వాటి సంరక్షణకు ఏర్పాట్లు చేయాలి.
- చివరి సోమవారం రోజు ఎన్.జి.సి. కార్యకలాపాలు, వినియోగదారుల కార్యకలాపాలపై సమీక్ష చేయాలి.
- ఈ మాసంలో జరిగే **జిల్లా స్థాయి** INSPIRE exhibitions మరియు Project ప్రదర్శనలో Phase-I, Phase-II లలో నిర్వహించబడిన ప్రదర్శనలలో హాజరుకాని విద్యార్థులు, ప్రస్తుతం ఎంపికైన విద్యార్థులు తప్పకుండా పాల్గొనేటట్లు చేయాలి.
- 2014-15 సంవత్సరానికిగాను INSPIRE అవార్డుల కొరకు విద్యార్థులను ఎంపికచేసి జిల్లావిద్యాధికారి **ఫార్మాట్** ద్వారా SCERT కి సమాచారం పంపాలి.



### పనిదినాలు : 25 రోజులు

### జూలై - 2014 సిలబస్

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | 2. జారిన గుండె (9)<br>3. మణిపూసలు (10) | 3. మేలిమి ముత్యాలు (10)<br>4. ప్రకృతి ఒడిలో (9)<br>5. అద్భుతమైన సెలవులు (ఉపవాచకం) (3) | 2. మన సంస్కృతి<br>3. అమ్మకోసం<br>ఉపవాచకం: 1.హద్దులు (హాస్యం) | 1. శాంతికాంక్ష<br>ఉపవాచకం : 1.స్వామివివేకానంద | ధన్యుడు<br>మాతృభావన<br>ఉపవాచకం : రామాయణం – బాల కాండం |
| హిందీ (ద్వితీయ భాష) | १. आम लेला आम<br>२. हमारा गाँव | २. सच्चा दोस्त (कहानी)<br>१. अगर पेड़ भी चलते होते<br>३. हिंदी दिवस (संवाद) • चूहे को गिली पेंसील | राजा बदल गया<br>२. (कहानी) .हंसी-खुशी (पठन हेतु)<br>३. प्यारा गाँव | २. गानेवाली चिड़िया (कहानी)।<br>३. बदलें अपनी सोच (भाषण लेख) | ३. ईदगाह (कहनी) यह रास्ता कहा जाता है।<br>३. हम भारतवासी (कवीता) शांती की राह में |
| ఆంగ్లము (తృతీయ భాష) | I want peace grand contest in the Forest | The towblue dress | The town child and the country child the new blue dress. | **Unit – 1**<br>A. The Snake and the Mirror (contd..)<br>B. The Duck and the Kangaroo (Poem)<br>C. Little Bobby | 1. Personality Development |
| గణితం | 2. పూర్ణాంకాలు (6)<br>3. సంఖ్యలతో ఆడుకొందాం (20)<br>4. ప్రాథమిక జ్యామితీయ భావనలు (1) | 1. పూర్ణ సంఖ్యలు (2)<br>2. భిన్నాలు, దశాంశాలు మరియు అకరణీయ సంఖ్యలు (25) | • ఏకచర రాశిలో రేఖీయ సమీకరణాలు<br>• చతుర్భుజీల నిర్మాణాలు | 1. సాంఖ్యాకశాస్త్రం<br>2. బహుపదులు మరియు కారణాంక విభజన<br>3. జ్యామితీయ మూలాలు | 1. సాంఖ్యకశాస్త్రం<br>2. సమితులు<br>3. బహుపదులు |
| భౌతిక, రసాయన శాస్త్రం | 2. అయస్కాంతాలతో ఆటలు (12)<br>3. వర్షం ఎక్కడి నుండి వస్తుంది? (10) | 2. ఆమ్లాలు – క్షారాలు (10)<br>3. పట్టు – ఉన్ని (10) | ఘర్షణ | చలనం<br>చలన నియమాలు | 2. రసాయన చర్యలు మరియు సమీకరణాలు వివిధ<br>3. కాంతి పరావర్తనము. |
| జీవశాస్త్రం | | | 1. కణం – జీవుల మౌళిక ప్రమాణం<br>2. సూక్ష్మజీవుల ప్రపంచం | జంతు కణజాలం<br>పర్యావరణ విద్య : 4. నుండి 7 అభ్యాసాలు | 2. శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ<br>3. ప్రసరణ – పదార్థ రవాణా వ్యవస్థ<br>పర్యావరణ విద్య : 4 నుంచి 7 అభ్యాసాలు |
| సాంఘీక శాస్త్రం | 3. ఆహార సేకరణ నుంచి ఆహార ఉత్పత్తి వరకు–ఆదిమానవులు (8)<br>4. ఆంధ్రప్రదేశ్–ప్రధాన భూస్వరూపాలు (పార్టు A & B)<br>కృష్ణా డెల్టాలోని ఒక గ్రామం – పెనమకూరు (10) | 3. చెరువులు – భూగర్భ జలాలు (6)<br>4. మహాసముద్రాలు – చేపలు పట్టుట (6)<br>5. యూరప్ (10) | సూర్యుడు – శక్తివనరు బ్రిటిష్, నిజాంల పాలనలో భూస్వాములు, కౌలుదారులు | భూమి ఆవరణములు యూరప్‌లో మారుతున్న సాంస్కృతిక సాంప్రదాయాలు (1300–1800) | 2. అభివృద్ధి భావనలు<br>3. ఉత్పత్తి ఉపాధి,<br>13. ప్రపంచయుద్ధాల మధ్య ప్రపంచం – 1900–1950 భాగం–1<br>14. ప్రపంచయుద్ధాల మధ్య ప్రపంచం – 1900–1950 భాగం–2 |
| వ్యాయామవిద్య | 1. సంసిద్దీకరణ (వార్మింగ్అప్)<br>2. యోగ (తాడాసనం) | 1. సంసిద్దీకరణ, మాస్ డ్రిల్<br>యోగ (తాడాసనం) | 1. సంసిద్దీకరణ<br>యోగ (తాడాసనం) | 1. సంసిద్దీకరణ<br>యోగ (తాడాసనం) | 1. సంసిద్దీకరణ<br>యోగ (తాడాసనం) |
| ఆరోగ్యవిద్య | 1. ఆరోగ్యం అంటే ఏమిటి?<br>రోగం అంటే ఏమిటి?<br>2. గజ్జి | 1. రోగాలు – కారణాలు – పర్యవసానాలు | 1. మానసిక ఆరోగ్యం | I. విషజంతువులు<br>• పాముకాటు<br>• తేలుకాటు | 1. టానిక్ తాగితే బలం వస్తుందా? |
| కళలు సాంస్కృతిక విద్య | 1. నచ్చిన బొమ్మ చేయడం<br>2. ఒరిగామి: పువ్వు, కుందేలు, గుడ్లగూబ, సూర్యుడు<br>3, కొలాజ్ : అలంకరణ వస్తువులు తయారీ<br>4. పాఠ్యపుస్తకంలోని గేయాలు<br>5. అభినయగేయాలు | 1. నచ్చిన బొమ్మ చేయడం<br>2. ఒరిగామి : కోడి<br>3, కొలాజ్ : అలంకరణ వస్తువులు తయారీ<br>4. పాఠ్యపుస్తకంలోని గేయాలు<br>5. అభినయగేయాలు | 1. నచ్చిన బొమ్మ చేయడం<br>2. పేపర్ కట్టింగ్ (దండ)<br>3, కొలాజ్ : అలంకరణ వస్తువులు తయారీ<br>4. పాఠ్యపుస్తకంలోని గేయాలు<br>5. అభినయగేయాలు | 1. నచ్చిన బొమ్మ చేయడం<br>2. కుట్టుపని (సంచి), పేపర్‌కట్టింగ్ : ఫ్లవర్‌వాజ్<br>3, అలంకరణ వస్తువులు తయారీ : ఇనుపతీగ<br>4. పాఠ్యపుస్తకంలోని గేయాలు<br>5. అభినయగేయాలు | 1. నచ్చిన బొమ్మ చేయడం<br>2. పేపర్ కట్టింగ్ : గిన్నె<br>3, కొలాజ్ : అలంకరణ వస్తువులు తయారీ<br>4. పాఠ్యపుస్తకంలోని గేయాలు<br>5. అభినయగేయాలు |
| కంప్యూటర్ | 1. What is ICT<br>Benefit & limitation of ICT | 1. What is ICT | 1. Introduction<br>ICT Tools in Education - Benefits and limitations | 1. What is ICT<br>2. Types of Computers - Tablet PC | 1. Advantages of ICT Education - Advantages |
| పనివిద్య | 2. ఆరోగ్యవిద్య | 2. ఆరోగ్యవిద్య | 2. ఆరోగ్యవిద్య | 2. ఆరోగ్యవిద్య | 2. ఆరోగ్యవిద్య |
| విలువల విద్య – జీవన నైపుణ్యాలు | 2. ఇవ్వడమే ఆనందం<br>3. నిరాడంబరత | 2. లక్ష్యసాధనలో తృప్తి<br>3. సహనగుణం | 2. అత్యాశ అనర్ధదాయకం<br>3. క్షమాగుణం | 2. కోరికలే దుఃఖానికి మూలం<br>3. ధైర్యంగా ఉందాం! | 2. ఏకాగ్రత<br>3. ఆత్మవిశ్వాసం |

### కాలనిర్ణయ పట్టిక - సూచనలు

#### ఈ సూచనలు అన్ని పాఠశాలలకు (గ్రామీణ, పట్టణ, జంటనగరాలు, జిల్లా కేంద్రాలలో ఉన్న పాఠశాలలకు) వర్తిస్తాయి.

- విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం పాఠశాల పనిదినాలు 220 రోజులకు తగ్గరాదు. వారానికి బడి 45 గంటలు పనిచేయాలి. అంటే రోజు $7\frac{1}{2}$ గంటలు పనిచేయాలి. ఈ సమయంలో ప్రతి రోజూ తప్పనిసరిగా $4\frac{1}{2}$ గంటలు పిల్లలు అభ్యసన పనుల్లో నిమగ్నం కావాలి. మిగతా 3 గంటల సమయంలో ఉపాధ్యాయులు బోధనకోసం సంసిద్ధులు కావాలి. పని అనుభవం, ఆటలు, ఆరోగ్యం, కళలు మొదలగు వాటికి కూడా ఈ సమయాన్ని వినియోగించాలి.
- ఉపాధ్యాయులు తమ తరగతికి చెందిన **'కాలనిర్ణయ పట్టిక'**ను తరగతి గదిలో ప్రదర్శించాలి. ప్రధానోపాధ్యాయుని వద్ద అన్ని తరగతులకు చెందిన కాలనిర్ణయ పట్టికలు అందుబాటులో ఉండాలి.
- అన్ని పాఠశాలలు ఉదయం 9.00 గంటలనుండి సా॥ 4.30 గంటల వరకు పనిచేయాలి. (భోజన విరామ సమయం కలుపుకొని)
- పిల్లలను కంప్యూటర్ ఆధారిత అభ్యసనం (CAL - Computer Aided Learning Programme) కార్యక్రమానికి పంపిస్తే తరగతి వారీ కాలనిర్ణయపట్టికలో దీన్ని పొందుపరచాలి.
- పిల్లలను **"మీనా"** కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం తరగతి వారీ కాలనిర్ణయ పట్టికలో పొందుపరచాలి.
- ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు కూడా బోధనాబాధ్యతలను ఇతర ఉపాధ్యాయులవలె స్వీకరించాలి.
- ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడు తనకు సంబంధించిన సబ్జక్టును కనీసం **"రెండు"** తరగతులకు బోధించాలి. అట్లే ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించాలి.
- తెలుగు, గణితం, విజ్ఞానశాస్త్రం, భౌతిక-రసాయనశాస్త్రం, జీవశాస్త్రం, సాంఘికశాస్త్రం, హిందీ, ఆంగ్లం సబ్జక్టుల వలనే ఆరోగ్యం-వ్యాయామవిద్య, పని విద్య, కళలు-సాంస్కృతికవిద్య, విలువలవిద్య మొదలైన వాటిని కూడా సబ్జక్టులుగానే భావించాలి. వాటికి కేటాయించిన పీరియడ్లలో తప్పని సరిగా వీటిపై పిల్లలకు అభ్యసనం కల్పించాలి.
- పాఠశాల ప్రార్థనా సమావేశం ముగిసిన ఐదు నిముషాలలోపునే ప్రధానోపాధ్యాయులు ఆ రోజు అనుపస్థితులైన ఉపాధ్యాయులకు చెందిన తరగతులకు తాత్కాలిక కాలనిర్ణయ పట్టికను రూపొందించి (Substitution) రిజిష్టరులో నమోదుచేసి బోధనాబాధ్యతలు కేటాయించాలి. ఎట్టి పరిస్థితులలోను విద్యార్థులు తరగతి గదిలో ఉపాధ్యాయుడు లేకుండా ఉండరాదు.
- పాఠశాల గ్రంథాలయ పుస్తకాలను పిల్లలతో చదివించాలి. పిల్లలు ఇంటికి పుస్తకాలను తీసికెళ్లి చదివేలా మరియు భోజన విరామ సమయంలో చదివేలా ప్రోత్సహించాలి.

- మొదటి వారంలో పాఠశాలలో ఉన్న పిల్లలందరికి "మొదటి **ఆరోగ్య పరీక్షలు"** నిర్వహించాలి. అలాగే "Deworming cum Handwashing day" కొరకు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. మండల ఆరోగ్య కేంద్రానికి తెలియచేయాలి. పిల్లల ఆరోగ్య వివరాలను ఆరోగ్యకార్డులో నమోదుచేయాలి. **ఆరోగ్య క్లబ్బును** ఏర్పాటుచేయాలి.
- ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులు తదుపరి వారానికి బోధనా ప్రణాళికను తదనుగుణంగా టి.ఎల్.ఎం. సిద్ధం చేసుకోవాలి.
- ఉపాధ్యాయులందరూ **పాఠశాల కాంప్లెక్స్** సమావేశానికి హాజరుకావాలి.
- ప్రాజెక్టు పనిలో భాగంగా ఈ మాసంలో విద్యార్థులను **వ్యవసాయ/ పర్యావరణ** విషయాల అవగాహన కొరకై గ్రామంలో ఆయా కాలానికి సంబంధించిన పంటల సమాచారాన్ని **సంరద్శన** ద్వారా అందచేయాలి.
- ఉపాధ్యాయులు వరుసగా 3 నుండి 5 రోజులలో బడికి హాజరుకాని పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- కంప్యూటర్లు ఉన్న పాఠశాలల్లో కంప్యూటర్ ఆధారిత అభ్యసన అమలు జరిగేలా చూడాలి.
- జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించాలి.

# పాఠశాల విద్యాశాఖ – తెలంగాణ ప్రభుత్వం

## ప్రాథమికోన్నత & ఉన్నత పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15

## ఆగష్టు - 2014

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు:

- 5.8.2014న "S.M.C" సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిని ప్రదర్శించాలి. పిల్లల హాజరు (అనుపస్థితి, డ్రాపవుట్), మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాల నిధుల వినియోగం గురించి చర్చించాలి.
- 14.08.2014న **స్వాతంత్ర్య దినోత్సవం**ను పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి.
- 15-08-2014 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ, బహుమతుల ప్రధానం.
- మొదటి వారంలో ఉపకారవేతనాలకై ప్రతిపాదనలను సాంఘిక సంక్షేమ శాఖకుపంపాలి.
- అన్ని తరగతులలో ఆగష్టు మాసంలో పూర్తయిన పాఠాలకు విద్యాప్రమాణాల ఆధారంగా $FA_1$ ప్రగతి వివరాలను, వారి ప్రగతిని CCE రిజిష్టరులో నమోదుచేయాలి.
- 3వ వారంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిపై చర్చించాలి. తరువాత మాసానికి లక్ష్యాలను నిర్ధారించాలి.
- జిల్లా స్థాయిలో సైన్స్ సెమినార్‌ను నిర్వహించాలి.



**పనిదినాలు : 23 రోజులు**

### ఆగష్టు - 2014 సిలబస్

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | 4. త్యాగం (ఉపవాచకం) (3)<br>5. స్నేహబంధం (9) | 6. శిల్పి (9)<br>7. భూదానం (0) | 4. ఇల్లు- ఆనందాల హరివిల్లు, 5. నీతి పరిమళాలు<br>ఉపవాచకం: 2. సాంస్కృతిక వైవిధ్యం | 4. ప్రేరణ<br>5. పద్యరత్నాలు | జానపదుని జాబు, శతక మధురిమ<br>రామాయణం బాలకాండం, అయోధ్యకాండం |
| హిందీ (ద్వితీయ భాష) | ३. रेलवे स्टेशन<br>४. बाज़ार | ४. अपना प्यारा भारतदेश (कविता)<br>५. आसमान गिरा (कहानी) .. बादल (पठन हैतु) | ४. कौन ? (कविता)<br>५. धरती की आँखें (कहानी) | ९. तारे ज.मीं पर (उपवाचक) (समीक्षा )<br>४. प्रकुति की सीख (कविता) | ४. कण - कण का अधिकारी (कविता)<br>५. लोक गीत (नीबेद) |
| ఆంగ్లము (తృతీయ భాష) | The Lost Casket in the bazaars of Hyderabad Tyagaraja the immortal Musician. | C.V. Raman, the Pride of India. Its change Susrutha, an Ancient Plastic Surgeon. | **Unit – 2**<br>A. Oliver Asks for More<br>B. The Cry of Children (Poem)<br>C. Reaching the Unreached | **Unit – 2**<br>A. True Height<br>B. What Is a Player? (Poem)<br>C. V.V.S. Laxman, Very Very Special | 2. Wit and humour |
| గణితం | 4. ప్రాథమిక జ్యామితీయ భావనలు (19)<br>5. రేఖలు మరియు కోణముల కొలతలు (12) | 2. భిన్నాలు, దశాంశాలు మరియు అకరణీయ సంఖ్యలు (7)<br>3. సామాన్య సమీకరణాలు (11), 4. రేఖలు - కోణములు (12)<br>5. త్రిభుజము ధర్మాలు (1) | • చతుర్భుజాల నిర్మాణాలు<br>• ఘాతాంకాలు మరియు ఘాతాలు<br>• అనుపాతంలో రాశులను పోల్చుట | 3. జ్యామితీయ మూలాలు<br>4. సరళరేఖలు మరియు కోణములు | 2. బహుపదులు<br>3. సరూప త్రిభుజాలు |
| భౌతిక, రసాయన శాస్త్రం | 4. జంతువులు ఏమి తింటాయి? (13)<br>5. పదార్థాలు - వస్తువులు (12) | 4. చలనం - కాలం (11)<br>5. ఉష్ణం (12) | కృత్రిమ ధారాలు మరియు ప్లాస్టిక్‌లు | మన చుట్టూ ఉన్న పదార్థం శుద్ధమేనా? | 4. ఆమ్లాలు, క్షారాలు మరియు లవణము<br>5. సమతల ఉపరితలముపై కాంతి వక్రీభవనము |
| జీవశాస్త్రం | | | జంతువులలో ప్రత్యుత్పత్తి | ప్లాస్మాపొర గుండా పదార్థాల కదలిక<br>పర్యావరణ విద్య : 8 నుంచి 11 అభ్యాసాలు | ప్రసరణ మరియు పదార్థ రవాణా వ్యవస్థ<br>ప.విద్య: 8 నుంచి 11 అభ్యాసాలు |
| సాంఘిక శాస్త్రం | 5. సలకం చెరువు - పీఠభూమిలో ఒక గ్రామం (8)<br>6. కూనవరం - కొండల మీదున్న గిరిజన గ్రామాలు (8) 7. నేటి వ్యవసాయం (6) | 6. ఫ్రాన్స్ - ఒక ఐరోపా దేశం (7)<br>7. ఆఫ్రికా (7)<br>8. నైజీరియా - ఆఫ్రికాలో ఒక దేశం (5) | ఋతువులు, ధృవప్రాంతాలు జాతీయోద్యం<br>ప్రారంభదశ (1885-1919) జాతీయోద్యం-<br>స్వాతంత్ర్య సాధన (1919-1947) | జలావరణము 17,18వ శతాబ్దాలలో<br>ప్రజాస్వామిక జాతీయవాద విప్లవాలు | 4. భారతదేశ శీతోష్ణస్థితి, 5. భారతదేశ నదులు, నీటి వనరులు, 14. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం - 1900-1950 భాగం-II |
| వ్యాయామవిద్య | మాస్‌డ్రిల్, లెజిమ్స్, స్పోర్ట్స్ & గైడ్స్<br>యోగా (త్రికోణాసనం) | మాస్‌డ్రిల్, లెజిమ్స్, స్పోర్ట్స్ & గైడ్స్<br>యోగా (త్రికోణాసనం) | మాస్‌డ్రిల్, లెజిమ్స్, స్పోర్ట్స్ & గైడ్స్<br>యోగా (త్రికోణాసనం) | మాస్‌డ్రిల్, లెజిమ్స్, స్పోర్ట్స్ & గైడ్స్<br>యోగా (త్రికోణాసనం) | మాస్‌డ్రిల్, లెజిమ్స్, స్పోర్ట్స్ & గైడ్స్<br>యోగా (త్రికోణాసనం) |
| ఆరోగ్యవిద్య | 3. జ్వరం చుట్టు ఉన్న మూఢనమ్మకాలు | 1. రోగాలు - కారణాలు - పర్యవసానాలు<br>2. ఆహారంలో పోషకవిలువలను కాపాడుకోవడం | 1. మానసిక ఆరోగ్యం | II. ఆహారంలో భాగాలు<br>• తక్కువ ఖరీదులో ఆహారం ఎలా పొందవచ్చు?<br>• హెల్త్‌డ్రింకులు | 2. గ్లూకోజ్ త్రాగాలా? |
| కళలు-సాంస్కృతిక విద్య | 1. మట్టితో బొమ్మలు చేయడం<br>2, కొలాజ్ : వెజిటబుల్ కార్వింగ్<br>3. ఒరిగామి: సూర్యుడు, పక్షి, పడవ, గొంగళిపురుగు<br>4. పాఠ్యపుస్తకంలోని గేయాలు<br>5. సంభాషణ | 1. మట్టితో బొమ్మలు చేయడం<br>2, కొలాజ్ : వెజిటబుల్ కార్వింగ్<br>3. పేపర్‌కట్టింగ్ : చేప<br>4. తొడుగులు, 5. పాఠ్యపుస్తకంలోని గేయాలు<br>6. సంభాషణ | 1. మట్టితో బొమ్మలు చేయడం<br>2, కొలాజ్ : వెజిటబుల్ కార్వింగ్<br>3. పేపర్‌కట్టింగ్ : ఫొటోఫ్రేమ్<br>4. తొడుగులు, 5. పాఠ్యపుస్తకంలోని గేయాలు<br>6. సంభాషణ | 1. మట్టితో బొమ్మలు చేయడం<br>2, కొలాజ్ : వెజిటబుల్ కార్వింగ్<br>3. పేపర్‌కట్టింగ్ : ఫ్లవర్‌వాజ్, ఇనుపతీగ<br>4. తొడుగులు, 5. పాఠ్యపుస్తకంలోని గేయాలు<br>6. సంభాషణ | 1. మట్టితో బొమ్మలు చేయడం<br>2, కొలాజ్ : వెజిటబుల్ కార్వింగ్<br>3. పేపర్‌కట్టింగ్ : గిన్నె<br>4. తొడుగులు, 5. పాఠ్యపుస్తకంలోని గేయాలు<br>6. సంభాషణలు |
| కంప్యూటర్ | Computer Generations | 2. Types of Microprocessors | 2. Types of ICT Tools : Laptop, Television | 3. Working of PC-IPO cycle; Artificial Intelligence - AI<br>4. Input Devices | 2. More about Tablet PC<br>3. More about Web Camera |
| పనివిద్య | 3. జనాభావిద్య | 3. జనాభావిద్య | 3. జనాభావిద్య | 3. జనాభావిద్య | 3. జనాభావిద్య |
| విలువల విద్య - జీవన నైపుణ్యాలు | 4. మంచిగా జీవిద్దాం<br>5. ప్రకృతివనరుల పరిరక్షణ | 4. మానవీయత<br>5. బాధ్యత నిర్వర్తించడం | 4. మన ఆలోచనలకు పదును పెడదాం<br>5. ఆదుకుందాం | 4. లక్ష్యాన్ని కలిగిఉందాం!<br>5. సామాజిక ఆస్తులను కాపాడుదాం | 4. భావోద్వేగ నైపుణ్యాలు<br>5. మన వారసత్వ సంపద |

### ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచనలు

**విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ఉపాధ్యాయుల విధులు, బాధ్యతలు :**

- అధ్యాయం-2, సెక్షన్-4 ప్రకారం ఆరు సంవత్సరాల వయస్సు పై బడిన పిల్లలు ఎవరైనా పాఠశాలలో చేరకపోతే, చేరి ఎలిమెంటరీ విద్యను పూర్తి చేసుకోకపోతే అతడు ఆ వయస్సుకు తగిన తరగతిలో తప్పక ప్రవేశం కల్పించాలి. ఐతే వయోపరిమితికనుగుణంగా తరగతిలో ప్రవేశం పొందిన పిల్లలు ఆ తరగతిలోని ఇతర పిల్లలతో సమాన స్థాయిని పొందడానికి ప్రత్యేక శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది. ఇందుకు కాలపరిమితిని నిర్ణయించాలి.
- **సెక్షన్-16** ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేంత వరకు పాఠశాలలో చేరిన ఏ విద్యార్థిని కూడ ఒకే తరగతిలో నిలిపివేయడం గాని పాఠశాల నుంచి తొలగించడం గాని చేయరాదు.
- **సెక్షన్-17** ప్రకారం ఏ విద్యార్థిని కూడా శారీరకంగా, మానసికంగా దండించకూడదు.
- **సెక్షన్-23** ప్రకారం ఎన్.సి.టి.ఇ. నిర్ధేశించిన విద్యార్హతలు (ఎన్.సి.టి.ఇ. నోటిఫికేషన్ తేది: 23.08.2010) కలిగిన వారే ఉపాధ్యాయులుగా పనిచేయడానికి అర్హులు.
- **సెక్షన్-24** ప్రకారం ఉపాధ్యాయులు బడికి సకాలంలో హాజరుకావాలి. నిర్ణీత సమయంలో సిలబస్‌ను పూర్తి చేయాలి. పిల్లలు నేర్చుకొనే సామర్థ్యాన్ని అంచనా వేయాలి. అవసరాన్ని బట్టి అదనపు తరగతులకు బోధన నిర్వహించాలి.
- **సెక్షన్-29**లో సూచించిన విధంగా ఉపాధ్యాయులు విద్యాప్రణాళికను పూర్తి చేయాలి. అట్లే ఈ సెక్షన్ ప్రకారం విద్యా విషయక సాధికార సంస్థ విద్యా ప్రణాళిక, మూల్యాంకన కార్యక్రమాలను రూపొందించేటపుడు కింది అంశాలను పరిగణలోకి తీసుకోవాలి.
  - రాజ్యంగంలో పొందుపరచిన విలువలకు అనుగుణంగా ఉండాలి.
  - విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి వీలుగా ఉండాలి.
  - పిల్లల జ్ఞానాన్ని, నైపుణ్యాలను, సామర్థ్యాలను, వైఖరులను పెంపొందించాలి.
  - పిల్లల్లో శారీరక, మానసిక శక్తులను సంపూర్ణంగా అభివృద్ధి పరచాలి.
  - కృత్యాలు, పరిశోధన, అన్వేషణల ఆధారంగా విద్యార్థి స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇచ్చే శిశుకేంద్రీకృత పద్ధతిలో అభ్యసనం జరగాలి.
  - వీలైనంత మేరకు పిల్లల మాతృభాషా మాధ్యమం ద్వారానే విద్యాబోధన జరగాలి.
  - భయం లేకుండా విద్యార్థి స్వేచ్ఛగా తన అభిప్రాయాలను వ్యక్తీకరించగల వాతావరణాన్ని కల్పించాలి.
  - నిరంతర సమగ్ర మూల్యాంకనం సాయంతో పిల్లల జ్ఞానం, అవగాహన, శక్తియుక్తుల వినియోగాన్ని అంచనా వేయాలి.
- రాష్ట్రానికిగాను రాష్ట్ర విద్యా శిక్షణా పరిశోధన సంస్థ (SCERT) ఈ విషయాలపై విద్యా హక్కుచట్టం-2009 ప్రకారం విద్యావిషయక సాధికారక సంస్థ.
- నిర్ధారించిన విద్యాప్రమాణాల సాధనకు అనుకూలంగా ప్రణాళిక రూపొందించుకోవాలి. దాని కనుగుణంగా బోధనాభ్యసన సామాగ్రిని తయారు చేసుకొని వినియోగిస్తూ బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించాలి.

- ప్రతిరోజు 11.45 నుండి 12.00 గంటల వరకు 'మీనా' రేడియో కార్యక్రమాన్ని 6, 7, 8 తరగతుల సోమ, బుధ, శుక్ర వారాల్లో విద్యార్థులకు విన్పించాలి.
- ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులు తదుపరి వారానికి బోధనా ప్రణాళికను తదనుగుణంగా టి.ఎల్.ఎం. తయారుచేసుకోవాలి.
- మాసంలో చివరి సోమవారం రోజున ఎన్.జి.సి. కార్యకలాపాలు, వినియోగదారుల కార్యకలాపాలపై సమీక్ష జరపాలి.
- జూన్‌లో నమోదైన విద్యార్థులసంఖ్య ప్రస్తుత మాసంలో కొనసాగుతున్న విద్యార్థుల సంఖ్యతో పోల్చి హాజరును సమీక్షించాలి. ఈ నివేదిక ప్రాజెక్టు డైరెక్టర్, సర్వశిక్షా అభియాన్ సంచాలకులు, పాఠశాల విద్యాశాఖకు విధిగా పంపాలి.
- ఉపాధ్యాయులు వరుసగా 3 నుండి 5 రోజులలో బడికి హాజరుకాని పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- ఈ మాసంలో జరిగే INSPIRE రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులను పంపాలి.

# పాఠశాల విద్యాశాఖ – తెలంగాణ ప్రభుత్వం

## ప్రాథమికోన్నత & ఉన్నత పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15

## సెప్టెంబర్ - 2014

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- **05-09-2014** న "గురుపూజోత్సవం" (ఉపాధ్యాయ దినోత్సవం) నిర్వహించాలి.
- **08-09-2014** న 'అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం' నిర్వహించాలి. ఇందుకోసం పిల్లలకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలి.
- **14-09-2014** న "హిందీ దివస్" సందర్భంగా పాఠశాలలో హిందీ ప్రాముఖ్యతను వివరించడం, పిల్లలకు హిందీలో వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించాలి.
- ఆగష్టు, సెప్టెంబరు మాసాల్లో పూర్తయిన పాఠాల ఆధారంగా భాషాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు చేపట్టాలి. అలాగే అన్ని తరగతులకు రెండవ నిర్మాణాత్మక మూల్యాంకనం ($FA_2$) ఫలితాలను CCE రిజిష్టరులో నమోదుచేయాలి.
- **30-09-2014** నాటికి డైస్ ఫారాలను పూర్తిచేసి మండల కేంద్రానికి సమర్పించాలి.
- ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులు తదుపరి వారానికి బోధనా ప్రణాళికను తదనుగుణంగా టి.ఎల్.ఎం. తయారుచేసుకోవాలి.
- 3వ వారంలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిపై చర్చించాలి. తదుపరి మాసానికి లక్ష్యాలను నిర్ధారించాలి.
- జిల్లాస్థాయి సైన్స్ సెమినార్‌లో ఎంపికైన వారిని రాష్ట్రస్థాయిలో నిర్వహించబడే సైన్సు సెమినార్‌కు పంపించాలి. విజేతల వివరాలను పాఠశాల నోటీస్ బోర్డులో ఉంచాలి.
- **23-09-2014** నుండి **05-10-2014** వరకు దసరా సెలవులు.
- "మీనా" రేడియో కార్యక్రమాన్ని **11.45** నుండి **12.00** గంటల వరకు **6, 7, 8** తరగతుల పిల్లలకు వినిపించాలి.
- మాసంలో చివరి సోమవారం రోజున ఎస్.జి.సి. కార్యకలాపాలు, వినియోగదారుల కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించాలి.
- **16.09.2014** నుండి **22.09.2014** వరకు అన్ని తరగతులకు మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని ($SA_1$) నిర్వహించాలి.



## పనిదినాలు: 18 రోజులు

## సెప్టెంబర్ - 2014 సిలబస్

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | 6. మ్రోగిన గంటలు (10)<br>7. క్రీడావార్త (10) | 8. పిల్లలకో ఉత్తరం (8)<br>9. ప్రకటన (9) | 6. ప్రతిజ్ఞ ఉపవాచకం : 3. హైదరాబాద్ సంస్థాన-విమోచనోద్యమం | 6. ప్రబోధం<br>ఉపవాచకం: 2. సావిత్రీబాయిపూలే | నేనెరిగిన బూర్గుల, నగర గీతం<br>ఉపవాచకం : రామాయణం – అయోధ్యాకాండం |
| హిందీ (ద్వితీయ భాష) | ५. मेरा परिवार<br>५. चिड़िया घर | ६. छुट्टी पत्र (पत्र लेखन)<br>.. नन्हा मुन्ना राही हूँ (कवीता) | ६. दिल्ली से पत्र<br>... ऐसा प्यरा देश है मेरा | ५. फुटबाल (संस्मरण)<br>६. बेटी के नाम पत्र (पत्र लेखन) | ... उलझन<br>६. अंतराष्ट्रीय स्तर पर हिंदी .... दो कलाकार |
| ఆంగ్లము (తృతీయ భాష) | What can a Dolar and Eleven, Cents Do?<br>A Nation's strength wilma Rudolph | Puru, the Brave<br>The magic of silk<br>Home they brought her warrior Dead | **Unit – 3**<br>A. The Selfish Giant I (One act play)<br>B. The Selfish Giant II(One act play)<br>C. The Garden Within (Poem) | **Unit – 3**<br>A. Swami Is Expelled from School<br>B. Not Just a Teacher, but a Friend (Poem)<br>C. Homework | 3. Human Relations |
| గణితం | 5. రేఖలు మరియు కోణముల కొలతలు (20)<br>6. పూర్ణ సంఖ్యలు (13)<br>7. భిన్నాలు – దశాంశ భిన్నాలు (21) | 5. త్రిభుజము ధర్మాలు (14)<br>6. నిష్పత్తి – ఉపయోగాలు (10) | • వర్గమూలాలు, ఘనమూలాలు<br>• పౌనఃపున్య విభజన పట్టికలు, రేఖాచిత్రాలు | 6. రెండు చరరాశులలో రేఖీయ సమీకరణాలు<br>7. త్రిభుజాలు | 10. క్షేత్రమితి<br>11. త్రికోణమితి |
| భౌతిక, రసాయన శాస్త్రం | 6. ఆవాసం (12)<br>7. పదార్థాలను వేరుచేయడం (12) | 6. వాతావరణం – శీతోష్ణస్థితి (10)<br>7. విద్యుత్ ప్రవాహం – ఫలితాలు (12) | లోహాలు మరియు అలోహాలు | అణువులు మరియు పరమాణువులు | 6. వక్రతలాల వద్ద కాంతి వక్రీభవనము<br>7. రంగుల ప్రపంచము – మానవుని కన్ను |
| జీవశాస్త్రం | | | కౌమారదశ | 12. మన గ్రామీణ జీవితం, 13. అందరికి ఆహారం ఎలా?, 14. మన ప్రజలే మన వనరు | 5. నియంత్రణ – సమన్వయ వ్యవస్థ<br>పర్యావరణ విద్య : 12 నుంచి 14 అభ్యాసాలు |
| సాంఘీక శాస్త్రం | 8. వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం (మొదటి మరియు రెండవ భాగాలు) (10)<br>9. తెగల సామూహిక నిర్ణయాధికారం (6)<br>10. మొదటి సామ్రాజ్యాలు, గణతంత్రాల ఆవిర్భావం (6) | 9. చేతి వృత్తులు – చేనేత వస్త్రాలు (7)<br>10. పారిశ్రామిక విప్లవం (7)<br>11. ఫ్యాక్టరీలో ఉత్పత్తి – కాగితపు పరిశ్రమ (7) | అడవులు–వినియోగం, సంరక్షణ, ఖనిజాలు, గనుల తవ్వకం హైదరాబాద్ రాష్ట్రంలో స్వాతంత్ర్యోద్యమం. | వాతావరణం 19వ శతాబ్దంలో ప్రజాస్వామిక విప్లవాలు | 15. వలసపాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు,<br>16. భారతదేశ జాతీయోద్యమం – దేశ విభజన స్వాతంత్ర్యం 1939–47 |
| వ్యాయామవిద్య | జిమ్నాస్టిక్స్, పిరమిడ్స్, యోగా (పద్మాసనం) | జిమ్నాస్టిక్స్, పిరమిడ్స్, యోగా (పద్మాసనం) | జిమ్నాస్టిక్స్, పిరమిడ్స్, యోగా (పద్మాసనం) | జిమ్నాస్టిక్స్, పిరమిడ్స్, యోగా (పద్మాసనం) | జిమ్నాస్టిక్స్, పిరమిడ్స్, యోగా (పద్మాసనం) |
| ఆరోగ్యవిద్య | 4. ముక్కు బెదరడం<br>5. పీచుపదార్థాలు | 2. ఆహారం పోషక విలువలను కాపాడుకోవడం ఎలా? | 2. కూల్‌డ్రింక్స్ త్రాగాలా? | II. ఆహారంలో భాగాలు<br>• హెల్త్‌డ్రింక్స్ ప్రత్యామ్నాయాలు<br>• నీరు • రక్తహీనత | II. ప్రథమ చికిత్స<br>1. ప్రాణరక్షణ సూత్రాలు |
| కళలు – సాంస్కృతిక విద్య | 1. గీతలతో బొమ్మలు<br>2, కొలాజ్ : మన సంస్కృతి ఆభరణాలు, ముగ్గులు<br>3. క్రాఫ్ట్ : చెట్టు, నెమలి, చేప, నత్త<br>4. తొడుగులు, అభినయగేయాలు<br>5. మూకాభినయం | 1. గీతలతో బొమ్మలు<br>2, కొలాజ్ : మన సంస్కృతి ఆభరణాలు, ముగ్గులు<br>3. క్రాఫ్ట్ : పేపర్‌కట్టింగ్ – నగలబాక్స్<br>4. తొడుగులు, అభినయగేయాలు<br>5. మూకాభినయం | 1. గీతలతో బొమ్మలు<br>2, కొలాజ్ : మన సంస్కృతి ఆభరణాలు, ముగ్గులు<br>3. క్రాఫ్ట్ : బహుమతి డబ్బా – పేపర్‌కట్టింగ్<br>4. తొడుగులు, అభినయగేయాలు<br>5. మూకాభినయం | 1. గీతలతో బొమ్మలు<br>2, కొలాజ్ : మన సంస్కృతి ఆభరణాలు, ముగ్గులు<br>3. క్రాఫ్ట్ : నమూనాలు – ఊయల<br>4. తొడుగులు, అభినయగేయాలు<br>5. మూకాభినయం | 1. గీతలతో బొమ్మలు<br>2, కొలాజ్ : మన సంస్కృతి ఆభరణాలు, ముగ్గులు<br>3. తొడుగులు, అభినయగేయాలు<br>4. మూకాభినయం |
| కంప్యూటర్ | Working of a PC - Number System | 3. Modem | 3. Ports of ICT - Scanner, Web Camera, Microphone | 5. Computer Storage<br>6. Computer Network - Security and Ethics | 4. Understand Modem<br>5. Factors effecting computer performance |
| పనివిద్య | 4. సాంస్కృతిక వైవిధ్యము – వినోదము | 4. సాంస్కృతిక వైవిధ్యము – వినోదము | 4. సాంస్కృతిక వైవిధ్యము – వినోదము | 4. సాంస్కృతిక వైవిధ్యము – వినోదము | 4. సాంస్కృతిక వైవిధ్యము – వినోదము |
| విలువల విద్య – జీవన నైపుణ్యాలు | 6. సమయం విలువైంది<br>7. మంచి ఆహారపు అలవాట్లు | 6. ముందుచూపు<br>7. జీవన విధానం | 6. కాపాడండీ.... కాపాడండీ<br>7. పోషక విలువలను కాపాడుకుందాం | 6. వస్తు పొదుపు<br>7. జీవనశైలి/ఆరోగ్య సమస్యలు | 6. ఆడంబరాలు<br>7. ప్రథమ చికిత్స |

### INSPIRE
### *(Innovation in Science Pursuit for Inspired Research)*

- INSPIRE కార్యక్రమం విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారు విజ్ఞానశాస్త్రాన్ని అధ్యయనం చేయడం, పరిశోధనా దృక్పథంతో విజ్ఞానశాస్త్ర కార్యక్రమాలవైపు ఆకర్షితులను చేసే దృక్పథంతో Department of Science & Technology ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న కార్యక్రమం.
- INSPIRE పథకంలో ప్రధానంగా 3 భాగాలు ఉన్నాయి. వాటిలో మొదటిది 6-10 తరగతుల విద్యార్థులకు INSPIRE అవార్డులు ఇవ్వడం, పాఠశాల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు రూ.5000 చొప్పన అవార్డు ప్రకటిస్తారు.
- రెండవది ఉన్నత విద్యలో B.Sc., M.Sc స్థాయిల్లో పిల్లలు విద్యను కొనసాగించడానికి రూ. 80,000 చొప్పన ఉపకార వేతనం మంజూరు చేయడం.
- మూడవది పరిశోధనా రంగాన్ని ఎంచుకుని యువ పరిశోధకులకు హామీతో కూడిన అవకాశాలను కల్పించడం.
- రాష్ట్రస్థాయి పోటీలలో 5% అంశాలను ఎంపికచేసి జాతీయ స్థాయి పోటీలకు పంపుతారు.
- ఇందుకు అయ్యే ఖర్చును విజ్ఞాన, శాస్త్ర సాంకేతిక విభాగం (Department of Science and Technology) వారు భరిస్తుంది.
- ఇందుకోసం 6 నుండి 10 తరగతులున్న అన్ని రకాల పాఠశాలల (ప్రభుత్వ గుర్తింపు పొందినవి) నుండి ప్రధానోపాధ్యాయుడు ప్రతిభగల్గిన, విజ్ఞాన శాస్త్రంలో ఆసక్తి, సామర్థ్యం కల్గిన పిల్లలను ఎంపికచేయాలి. అలా ఎంపికచేసిన పిల్లల వివరాలను ONLINE లో అందచేయాలి.
- మన రాష్ట్రం నుండి ఇందుకోసం ప్రతిసంవత్సరం పిల్లల వివరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపించాల్సి ఉన్నందున పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిల్లల వివరాలను **పాఠశాల ప్రారంభంకాగానే** జిల్లా విద్యాధికారికి అందజేయాల్సి ఉంటుంది.
- జిల్లాలోని అన్ని పాఠశాలల నుండి వచ్చిన పిల్లల వివరాలను జిల్లా విద్యాధికారి క్రోడీకరించి, రాష్ట్ర విద్యాశాఖ ద్వారా కేంద్రప్రభుత్వంలోని విజ్ఞానశాస్త్రం, సాంకేతిక విభాగానికి పంపిస్తారు.

### జూనియర్ రెడ్‌క్రాస్ టీమ్

1. ప్రతి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో జూనియర్ రెడ్‌క్రాస్ టీమ్‌లు ఏర్పరుచుట తప్పనిసరి.
2. ప్రతి విద్యార్థి నుండి రూ.5/- చొప్పన వసూలు చేసి రెడ్‌క్రాస్ నిధిని ఏర్పరచాలి. (మెంబర్‌షిప్ చేయించాలి)
3. జూనియర్ రెడ్‌క్రాస్ వింగ్‌కు రూ.50/- ప్రతి సంవత్సరం చెల్లించి పాఠశాలను సంస్థలో రిజిస్ట్రేషన్ చేయించాలి.
4. సంస్థలో రిజిస్ట్రేషన్ చేయించబడిన పాఠశాలలో రిజష్టరై, మెంబరైన ఏ విద్యార్థికైనా అనారోగ్యం ఏర్పడితే, రెడ్‌క్రాస్ టీము నుండి వైద్య సహకారం పొందే అవకాశం ఉంది.
5. వీరు పాఠశాలకు "ప్రథమ చికిత్స" పెట్టెను ఇస్తారు.

### విద్య - వైజ్ఞానిక విహారయాత్ర

1. సెలవు రోజులలో, జనవరికి ముందు విహారయాత్రలు చేపట్టాలి.
2. 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు చొప్పన, సంరక్షకునిగా పంపాలి.
3. ఆడపిల్లలున్నచో 'మహిళా ఉపాధ్యాయురాలిని' పంపాలి.
4. విహారయాత్రలకు వెళ్లేముందు తల్లిదండ్రుల యొక్క, విద్యా కమిటీ నిర్వాహకుల యొక్క, విద్యాశాఖాధికారుల ఆమోదం తప్పనిసరిగా పొందాలి.

- అసైన్‌మెంట్‌లో భాగంగా విషయవారీగా, తరగతి వారీగా ప్రాజెక్టు పనులను పిల్లలతో చేయించాలి. ఈ మాసంలో విద్యార్థులకు పరిసరాలలో వాడుకలో ఉన్న ఒకటి లేదా రెండు **చేతి వృత్తుల** వారి వద్దకు వెళ్ళి వారి వృత్తులపై అవగాహన కల్పించాలి. వీరితో మాట్లాడించాలి. అందుకు సంబంధించిన జ్ఞానాన్ని అందజేయాలి.
- **"బాలికా చేతన"** కార్యక్రమాన్ని బాలికా సంఘాల ఆధ్వర్యంలో **బాలికల విద్య, ఆరోగ్యం, సాధికారత** అంశాలపై చర్చింపజేయాలి. మాట్లాడించాలి.
- ఉపాధ్యాయులు వరుసగా 3 – 5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి INSPIRE ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులను పంపాలి.

# పాఠశాల విద్యాశాఖ – తెలంగాణ ప్రభుత్వం
# ప్రాథమికోన్నత & ఉన్నత పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15
## అక్టోబర్ - 2014

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- **02-10-2014** రోజు "మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి"ల జయంతి సందర్భంగా పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించాలి.
- $SA_1$ ఫలితాలను CCE రిజిష్టరులో నమోదు చేయాలి.
- ప్రతి శుక్రవారం రోజు ఉపాధ్యాయులు తదుపరి వారానిని బోధనా ప్రణాళికను తదనుగుణంగా టి.ఎల్.ఎం. తయారు చేసుకోవాలి.
- 3వ వారంలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించాలి. మొదటి సంగ్రహణాత్మక ఫలితాలపై సమీక్ష జరపాలి. ఏఏ అంశాలలో పిల్లలు వెనుక బడ్డారో గుర్తించాలి. అభివ్యక్తపరచడం కోసం చర్యలు చేపట్టాలి.
- **21-10-14న "SMC"** సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిని ప్రదర్శించాలి. పిల్లల హాజరు (అనుపస్థితి, డ్రాపవుట్), మధ్యాహ్న భోజనం అమలు, పాఠశాల నిధుల వినియోగం గురించి చర్చించాలి.
- **24-10-14న** 'ఐక్యరాజ్యసమితి దినోత్సవం' నిర్వహించాలి.
- పిల్లలందరు తమ అభ్యసన అనుభవాలు, ప్రతిస్పందనలతో డైరీ రాసేలా చూడాలి.



## పనిదినాలు : 21 రోజులు

## అక్టోబర్ - 2014 సిలబస్

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | 8. మేముసైతం (9)<br>9. సోమనాద్రి (ఉపవాచకం) (3) | 10. ఏడు చేతుల రాకాసి చెట్టు (ఉపవాచకం) (3) | 7. అజంతా చిత్రాలు<br>ఉపవాచకం : 4. మధుపర్కాలు | 7. ససేమిరా | యక్షుడి అప్పు<br>ఉపవాచకం – రామాయణం అరణ్యకాండం |
| హిందీ (ద్వితీయ భాష) | ७. मैदान | ७. चारमीनर (कविता)<br>८. हमारे त्यौहार (संवाद) | ७. त्यौहारों का देश | .. सम्मक्का- सारक्का जातरा (निबंध) (उपवाचक) | ७. भारत्ति पद (कविता)<br>८. स्वराजय की नींव (एकांकी |
| ఆంగ్లము (తృతీయ భాష) | An Adventure the naughty boy | Tenali Paint a Horse Dear Mum | **Unit – 4**<br>A. The Fun They Had<br>B. Preteen Pretext (Poem) | **Unit – 4**<br>A. What Is Man Without the Beasts?<br>B. The River (Poem) | 4. Films and Theatre |
| గణితం | 7. భిన్నాలు – దశాంశ భిన్నాలు (12) | 6. నిష్పత్తి – ఉపయోగాలు (12) | • పౌనఃపున్య విభజన పట్టికలు, రేఖాచిత్రాలు<br>• జ్యామితీయ భావనలు | 7. త్రిభుజాలు<br>8. చతుర్భుజాలు | 10. క్షేత్రమితి<br>11. రెండు చరరాశులలో రేఖీయ సమీకరణాల జత |
| భౌతిక, రసాయన శాస్త్రం | 8. దారాల నుంచి దుస్తుల దాకా (11) | 8. గాలి పవనాలు – తుఫాను (12) | ధ్వని | పరమాణువుతో ఏముంది | 7. మానవకన్ను – రంగుల ప్రపంచము<br>8. పరమాణు నిర్మాణము |
| జీవశాస్త్రం | | | జీవవైవిధ్యం- సంరక్షణ | జ్ఞానేంద్రియాలు<br>పర్యావరణ విద్య : 15 నుంచి 18 అభ్యాసాలు | 6. ప్రత్యుత్పత్తి – పునరుత్పాదక వ్యవస్థ<br>పర్యావరణ విద్య : 15 నుంచి 18 అభ్యాసాలు |
| సాంఘీక శాస్త్రం | 11. మొదటి సామ్రాజ్యాలు (6)<br>12. ప్రజాస్వామ్య ప్రభుత్వం (6) | 12. రవాణా వ్యవస్థ – ప్రాధాన్యత (6) | జీవావరణం పారిశ్రామికీకరణ, సామాజిక మార్పు | ద్రవ్యం, బ్యాకింగ్ జీవనాధారం- సాంకేతిక విజ్ఞాన ప్రభావం | 6. ప్రజలు, 7. ప్రజలు – నివాస ప్రాంతాలు<br>8. ప్రజలు – వలసలు<br>9. భారతజాతీయోద్యమం – దేశవిభజన 1939-1947 |
| వ్యాయామవిద్య | అథ్లెటిక్స్, మేజర్‌గేమ్స్,<br>యోగా (పవనముక్తాసనం) | అథ్లెటిక్స్, మేజర్‌గేమ్స్,<br>యోగా (పవనముక్తాసనం) | అథ్లెటిక్స్, మేజర్‌గేమ్స్,<br>యోగా (పవనముక్తాసనం) | అథ్లెటిక్స్, మేజర్‌గేమ్స్,<br>యోగా (పవనముక్తాసనం) | అథ్లెటిక్స్, మేజర్‌గేమ్స్,<br>యోగా (పవనముక్తాసనం) |
| ఆరోగ్యవిద్య | 6. పిడుగుపాటు | 3. వాతల వైద్యం | 2. కూల్‌డ్రింకులు త్రాగాలా? | III. ఆరోగ్యంలో మూఢనమ్మకాలు<br>• సెలైన్ పెడితే బలం వస్తుందా?<br>• దయ్యాలు పట్టాయా? | II. ప్రథమ చికిత్స<br>1. ప్రాణరక్షణ సూత్రాలు |
| కళలు – సాంస్కృతిక విద్య | 1. చిత్రలేఖనం : అంచెల బొమ్మలు<br>ఓరిగామి : ఇల్లు, కుందేలు<br>పేపర్‌కటింగ్ : టేబుల్, ఈగ, పూలతోట<br>2. క్రాఫ్ట్ : కొలాజ్‌వర్క్ (మన సంస్కృతి ఆభరణాలు, ముగ్గులు)<br>3. పప్పెట్రీ : తొడుగులు<br>4. సంగీతం : అభినయగేయాలు<br>5. థియేటర్ రోల్‌ప్లే | 1. చిత్రలేఖనం : అంచెల బొమ్మలు<br>ఓరిగామి : ఇల్లు, కుందేలు<br>పేపర్‌కటింగ్ : బాక్స్, ఏనుగు<br>2. క్రాఫ్ట్ : కొలాజ్‌వర్క్ (మన సంస్కృతి ఆభరణాలు, ముగ్గులు)<br>3. పప్పెట్రీ : తొడుగులు<br>4. సంగీతం : అభినయగేయాలు<br>5. థియేటర్ రోల్‌ప్లే | 1. చిత్రలేఖనం : అంచెల బొమ్మలు<br>ఓరిగామి : ఇల్లు, కుందేలు<br>పేపర్‌కటింగ్ : బంతి<br>2. క్రాఫ్ట్ : కొలాజ్‌వర్క్ (మన సంస్కృతి ఆభరణాలు, ముగ్గులు)<br>3. పప్పెట్రీ : తొడుగులు<br>4. సంగీతం : అభినయగేయాలు<br>5. థియేటర్ రోల్‌ప్లే | 1. చిత్రలేఖనం : అంచెల బొమ్మలు<br>ఓరిగామి : ఇల్లు, కుందేలు<br>పేపర్‌కటింగ్ : గిన్నె<br>2. క్రాఫ్ట్ : కొలాజ్‌వర్క్ (మన సంస్కృతి ఆభరణాలు, ముగ్గులు)<br>3. పప్పెట్రీ : తొడుగులు<br>4. సంగీతం : అభినయగేయాలు<br>5. థియేటర్ రోల్‌ప్లే | 1. చిత్రలేఖనం : అంచెల బొమ్మలు<br>ఓరిగామి : ఇల్లు, కుందేలు<br>పేపర్‌కటింగ్ : బాక్స్, ఏనుగు<br>2. క్రాఫ్ట్ : కొలాజ్‌వర్క్ (దృశ్యం) మన సంస్కృతి ఆభరణాలు, ముగ్గులు<br>3. పప్పెట్రీ : తొడుగులు<br>4. సంగీతం : అభినయగేయాలు<br>5. థియేటర్ రోల్‌ప్లే |
| కంప్యూటర్, | Input & storage devices | 4. Multimedia and its uses | 4. Printers - types of printers<br>5. Modem and NIC | 7. Organizing files and folders | 6. Configuring Windows for Network<br>7. Computer Virus |
| పనివిద్య | 5. సామాజిక అంశాలపై అవగాహన – స్పందన | 5. సామాజిక అంశాలపై అవగాహన – స్పందన | 5. సామాజిక అంశాలపై అవగాహన – స్పందన | 5. సామాజిక అంశాలపై అవగాహన – స్పందన | 5. సామాజిక అంశాలపై అవగాహన – స్పందన |
| విలువల విద్య – జీవన నైపుణ్యాలు | 8. అతిథులను ఆదరిద్దాం<br>9. నీటిచుక్కను కాపాడుకుందాం | 8. ప్రకృతిప్రేమ<br>9. కాలుష్యనివారణ | 8. మన ఆచారాలు<br>9. భూకాలుష్యాన్ని నివారిద్దాం | 8. కుటుంబ విలువలు<br>9. వ్యర్థాల పునర్వినియోగం | 8. వసుదైక కుటుంబం<br>9. జీవవైవిధ్యం |

## విద్యా ప్రమాణాలు (Academic Standards) సాధనకు విషయవారీ ప్రధానాంశాలు

**1) తెలుగు :**
1. వినడం, ఆలోచించి మాట్లాడడం
2. చదవడం, అర్థంచేసుకుని వ్యక్తీకరించడం
3. స్వీయరచన
4. పదజాలాభివృద్ధి
5. సృజనాత్మక వ్యక్తీకరణ
6. భాషను గురించి తెలుసుకోవడం
7. ప్రశంస

**2) హిందీ :**
1. సున్‌నా - బోల్‌నా
2. అర్థ్‌గ్రహణ్ కె సాత్ పఢ్‌నా
3. లేఖన్
4. శబ్దావళి
5. సృజనాత్మక్ అభివ్యక్తి
6. భాషాకే భారేమే మాలూమ్ కర్‌నా

**3) ఇంగ్లీష్ :**
1. Listening and Responding
2. Reading Comprehension
3. Conventions of Writing
4. Vocabulary
5. Awareness on Grammar
6. Creative expressions - Oral & written (Discourses)

**4) గణితం :**
1. సమస్య సాధన (Problem Solving)
2. కారణాలు చెప్పడం - నిరూపణ (Reasoning & Proof)
3. వ్యక్తీకరణ (Communication)
4. సంధానాలు (Connections)
5. ప్రాతినిధ్యం-దృశ్యీకరణ (Representation-Visualisation)

**5) విజ్ఞానశాస్త్రం :**
